# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 14-11-2024 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- జన్‌జాతీయ గౌరవ దివాస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈరోజు జాతిని ఉద్ధేశించి ప్రసంగించారు.
- భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కామన్వెల్త్ ఆఫ్ డొమినికా తమ దేశ అత్యున్నత పౌరపురస్కారాన్ని ప్రకటించింది.
- అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ మరింత విస్తరించేలా ప్రభుత్వం దృష్టి సారిస్తోందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.
- పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు.
- శ్రీలంక పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఈరోజు ముగిసింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

జన్‌జాతీయ గౌరవ దివాస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈరోజు జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలియజేశారు. 'ధర్తీ ఆబా' భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఏడాది పొడవునా నిర్వహిస్తున్నామన్నారు. భగవాన్ బిర్సా ముండా యొక్క పవిత్ర స్మృతికి దేశ పౌరులందరి తరఫున గౌరవపూర్వక నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి మాట్లాడూతూ....

(వాయిస్ 34 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కామన్వెల్త్ ఆఫ్ డొమినికా తమ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని ప్రకటిస్తూ... రోజు ఓ ప్రకటన విడుదల చేసింది. కరోనా సమయంలో డొమినికాకు భారత్ అందించిన సహకారాన్ని గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేయనున్నామని ఆ ప్రకటనలో పేర్కొంది. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి నరేంద్రమోదీ విశేష కృషి చేశారని కొనియాడింది. గయానాలో జరిగే ఇండియా - కారికోమ్ సదస్సులో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈనెల 19 నుంచి 21 వరకూ ఈ సదస్సు జరగనుంది. “2021 ఫిబ్రవరిలో డొమినికాకు 70 వేల కొవిడ్ వ్యాక్సిన్ డోసులను పంపించి భారత్ తమకు అండగా నిలిచిందని ఆదేశం పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఆరోగ్యం, విద్య, ఐటీ రంగంలో భారత్ తమకు మద్దతు అందిస్తోందని డొమినికా ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ మరింత విస్తరించేందుకు ప్రభుత్వం దృష్టి సారిస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలోని భారత మండపంలో 43వ భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను కేంద్రమంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతర్జాతీయ ఎగ్జిబిటర్లను ఆహ్వానిస్తూ ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లోనూ భారత్ ఫెయిర్‌ను నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఇది ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ విస్తరణకు దోహదపడుతుందన్నారు. ఈ సంవత్సరం “వికసిత్ భారత్ @ 2047” ఇతివృత్తంతో 14 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో చైనా, ఈజిప్ట్, ఇరాన్, దక్షిణ కొరియా, థాయిలాండ్, టర్కీ, అమెరికాతో సహా 11 దేశాలు పాల్గొంటున్నాయి.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం వేదికగా ఆయనకు నివాళులర్పించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ప్రతి సంవత్సరం బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ లో 1889 నవంబర్ 14న నెహ్రూ జన్మించారు. లండన్ లో న్యాయ విద్యను అభ్యసించిన అనంతరం అలహాబాద్లో న్యాయవాద వృత్తిని చేపట్టినప్పటికీ, జాతిపిత మహాత్మాగాంధీ ప్రేరణతో జాతీయోద్యమంలో ప్రవేశించి పలుమార్లు జైలు జీవితం గడిపారు. స్వాతంత్ర్యానంతరం 1947 ఆగష్టు 15వ తేదీన ఏర్పడిన భారత ప్రభుత్వంలో నెహ్రూ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

శ్రీలంకలోని పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ రోజు ముగిసింది. 1కోటీ 7లక్షల మంది శ్రీలంక ఓటర్లు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసన అనంతరం ఓట్ల లెక్కింపు సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఇటీవల ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ హయాంలో అమెరికాతో భారత్ సంబంధాలు మరింత మెరుగుపడనున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ట్రంప్ మధ్య ఉన్న సాన్నిహిత్యమే అందుకు కారణమన్నారు. ఈరోజు జరిగిన గ్లోబల్ లీడర్‌షిప్ సదస్సులో కేంద్రమంత్రి మాట్లాడుతూ.... ఇరు దేశాల మధ్య బంధం ఎప్పటికప్పుడు బలోపేతం అవుతూ వస్తోందన్నారు. ట్రంప్ ప్రభుత్వంతో ఈ బంధం మరింత బలోపేతం కానుందని కేంద్రమంత్రి పేర్కొంటూ...

(వాయిస్ 32 సెకన్లు)

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

జార్ఖండ్‌లో రెండవ దశ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఎన్డీయే, ఇండియా కూటమి నాయకులు తమ పార్టీ అభ్యర్థులకు మద్దతునిచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ధన్‌బాద్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. మరోవైపు, జార్ఖండ్ డియోఘర్‌లోని శరత్‌లో జరిగిన ఎన్నికల సభలో జార్ఖండ్ ముక్తి మోర్చా సీనియర్ నాయకులు, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రసంగించారు. ఆర్జేడీ, ఏజేఎస్‌యూ, వామపక్ష పార్టీల నాయకులు కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ర్యాలీల్లో ప్రసంగించనున్నారు. రెండవ దశ పోలింగ్ ఈ నెల 20న, ఓట్ల లెక్కింపు 23న జరగనుంది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ప్రయాణీకులు రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ - లక్నోల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతోందని దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల ముఖ్య అధికారి ఎ.శ్రీధర్ తెలిపారు. 07084 నెంబరుతో ఈ ప్రత్యేక రైలు రేపు సాయంత్ర 7 గంటల 5 నిమిషాలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి ఆదివారం సాయంత్రం 6 గంటలకు లక్నో చేరుకుంటుందని తెలియజేశారు. తిరుగుపయనంలో 07083 నెంబరుతో ఈ ప్రత్యేక రైలు సోమవారం అనగా 18వ తేదీన లక్నోలో ఉదయం 9 గంటల 50 నిమిషాలకు బయలుదేరి 20వ తేదీన అనగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ చేరుకుటుందని ఆయన వెల్లడించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

జనజాతీయ్ గౌరవ్ దివస్‌ను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు బీహార్‌లోని జమూయిని సందర్శించనున్నారు. దీనిలో భాగంగా ధరతీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జన్మదిన వార్షికోత్సవ వేడుకలను ఆయన ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా గౌరవార్థం స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ప్రధానమంత్రి ఆవిష్కరించనున్నారు. ఈ ప్రాంతంలోని గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో గిరిజన వర్గాల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఉద్దేశించిన 6,640 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్ - మనసులోని మాట" కార్యక్రమం 116వ సంచిక ఈనెల 24వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. “మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు, సలహాలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్ కు ఈనెల 22వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

మహిళల ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా బిహార్ లోని రాజ్‌గిర్ లో ఈరోజు జరిగిన మ్యాచ్ లో థాయ్‌లాండ్‌ని, భారత్ 13 - 0 తేడాతో ఓడించి హ్యాట్రిక్ విజయాన్ని సాధించింది. దీనితో భారత్ సెమీ ఫైనల్ కు చేరుకుంది. అంతకుముందు భారత్.. మలేసియాను 4-0 తేడాతో, దక్షిణ కొరియాను 3-2 తేడాతో ఓడించింది. శనివారం జరిగే మ్యాచ్ లో చైనాతో పోటీపడనుంది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

గురునానక్ దేవ్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి శుభాకాంక్షలు తెలియజేశారు. గురునానక్ బోధనలు దైనందిన జీవితంలో ఐక్యత, సమానత్వాన్ని పెంపొందిస్తాయని రాష్ట్రపతి ద్రౌపడి ముర్ము అన్నారు. ప్రేమ, విశ్వాసం,

సత్యం, త్యాగం గురునానక్ మార్గదర్శకాలుగా నిలుస్తాయని సామాజిక మాధ్యమం వేదికగా రాష్ట్రపతి పేర్కొన్నారు. గురునానక్ జీవితం, ఆధ్యాత్మిక శ్రేయస్సు, సమానత్వం, కరుణ మనల్ని మానవాళికి సేవ చేసే మార్గం వైపు నడిపిస్తుందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అన్నారు. సమ్మిళిత, సుసంపన్నమైన భారతదేశాన్ని నిర్మించడంలో గురునానక్ బోధనలు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 77,636 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 77,580 వద్ద ముగిసింది. నిఫ్టీ 23,532 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరింత తగ్గి 84.41కి చేరింది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.23 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2546 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =